వైవియు విసితో రాయలసీమ యూనివర్సిటీ వీసీ భేటీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ తో రాయలసీమ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య సుధీర్ ప్రేమ్ కుమార్ భేటీ అయ్యారు. సోమవారం వైవీయూకి వచ్చిన ఆయనకు వీసీ ఆచార్య సుధాకర్ పుష్పగుచ్చం అందజేసి మర్యాద ూపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెండు విశ్వవిద్యాలయాల ప్రగతి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఆచార్య షావలిఖాన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 13, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

నాణ్యతగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి:కలెక్టర్

విశాలాంధ్ర- రాయచోట టౌన్: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలు మరలా రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు... ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకం. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి. పెండింగ్ ఉన్న ఆర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలి. డివిజన్ స్థాయిలో, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్ మరియు మండల అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలి:ఎస్పీ

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సిద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బంద ోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది కి శిక్షణా కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రొద్దుటూరు పట్టణం లోని ఐ.ఎం.ఎ హాలులో ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు డి.ఎస్.పి మురళీధర్, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలోని నర్సుల సమస్యలను పరిష్కరించండి

రాష్ట్ర నర్సెస్ స్ట్రగుల్ కమిటీ ఆవేదన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైద్యశాఖలో అతి ముఖ్యమైన విభాగమైన నర్సింగ్ విభాగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాంట్రాక్టు నర్సుల సర్వీసులను రెగ్యులర్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం ఏమాత్రం సమంజసం కాదని రాష్ట్ర నర్సెస్ స్ట్రగుల్ కమిటీ కో

-2లో

సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట నందు సోమవారం అన్నమయ్య జిల్లాలోని పోలీస్ అధికారులకు మినిస్టరీ ఆఫ్ హోమ్ అఫైర్స్, న్యూ డిల్లీ వారి ఆధ్వర్యంలో సోషల్ మీడియ-సైబర్ క్రైమ్ మరియు సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ శంకర్ పురానిక్ , డైరెక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, ఎంజీఐ, యుఎస్ఏ వారు మాట్లాడుతూ పోలీస్‌లు సైబర్ నేరాలను ఎలా అరికట్టవచ్చో అన్న విషయంపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి ఉపయోగపడే పలు అప్లికేషన్స్ మరియు సైబర్ నేరాలను ఏ విధంగా కనుగొనవచ్చో క్లుప్తంగా విశదీకరించారు. తరచూ జరిగే సైబర్ నేరాలను ఎలా పసిగట్టవచ్చో, వాటిని ప్రారంభ దశలో ఎలా అరికట్టాలో తెలియజేశారు. పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని దీంతో చాలామంది మృత్యువాత పడడమే కాకుండా వేదన పడుతున్నారని తెలిపారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ తాము ప్రతి జిల్లాలోని పోలీసులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి సైబర్ నేరాల నివారణ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఏటీఎం, వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా ఎక్కువగా ఉండటం వల్ల సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రజలపై దృష్టి సారించి వారిని తీవ్రంగా నష్టపరుస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని అందరూ డౌన్లోడ్ చేసి వెంటనే షేర్ చేస్తున్నారని , అలా ఎప్పుడూ చేయకూడదని చెప్పారు. మొదటిగా అవి ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపించారు ,మనం డౌన్లోడ్ చేయవచ్చా చేయకూడదా అనే అంశాలపై దృష్టి సారించి అవగాహన తెచ్చుకుని అవసరమైతేనే డౌన్లోడ్ చేయాలని లేకుంటే చూసి వదిలేయాలని చెప్పారు. అదేవిధంగా కొందరు ఫేక్ ఈమెయిల్ ఐడీలతో చాలామందిని మోసం చేస్తున్నారని తెలిపారు.ఫోన్లతో పాటు సిసి కెమెరాలు కూడా ఎక్కువగా హ్యాకింగ్ అవుతున్నాయని చెప్పారు. ఆర్థిక నేరాలు కూడా రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సైబర్ నేరాలను తగ్గించేందుకు ప్రతి పోలీస్ అధికారి తన వంతు కృషి చేయాలని తెలిపారు. పోలీసులు సైబర్ నేరాలపై మంచి స్కిల్స్ నేర్చుకోవాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క పోలీసు అధికారి తో పాటు సిబ్బంది కూడా సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అప్పుడే మనం క్రైమ్ రేటును తగ్గించవచ్చునని తెలిపారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అధినేత చొప్ప గంగిరెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రత్యేక సెమినార్లు నిర్వహించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. చివరగా కళాశాలలోని విద్యార్థులకు ఐఐటి బాంబేకి చెందిన డాక్టర్ వివేకానంద్ సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, రాజంపేట డిఎస్పి చైతన్య , కళాశాల వైస్ ప్రెసిడెంట్ చొప్ప ఎల్లారెడ్డి, కళాశాల డీన్ సుబ్బారావు, ఈసీఈ హెచ్ఓడీ డాక్టర్ సిహెచ్ నాగరాజు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డాక్టర్ కాశిగారి ప్రసాద్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీన్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు సత్కారం..

సైబర్ క్రైమ్ వర్క్ షాప్ కు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు విచ్చేసిన జిల్లా పోలీస్ అధికారి కృష్ణారావును అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల అధినేత చొప్ప గంగిరెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డిఎస్పి వీఎన్కే చైతన్యను , వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉదయ్ శంకర్ పురానిని, వివేకానంద ను సత్కరించారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా కళాశాల అధినేత డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చొప్పా ఎల్లారెడ్డిలను ఘనంగా సత్కరించారు.

ఇంకెన్నాళ్లు మాకు ఈ తాగునీటి ఇబ్బందులు

గ్రామాలలో మొదలైన తాగునీటి సమస్యలు - 8 నెలలుగా ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే వారు లేరు
నిరుపయోగంగా మంచినీటి ట్యాంకులు -పనిచేయని బోర్లు,మోటర్లు, చేతి బోరింగులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీ వాయులుడ్ బిడికిలో సుమారు 8 నెలలుగా తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని 130 ఇండ్ల ప్రజలకు నీరు లేక మహిళలు విద్యార్థులు,యువకులు, ముసలి,ముతక, ఇబ్బందులు పడుతున్న ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడంతో గత ఏడాది జూన్ నుండి పందులు పడుతున్నామని బోరు ఉన్న అందులో నీరు సరిగా రావడం లేదని ఓటర్ వేసిన రెండు ఇండ్లకు మాత్రమే నీరు వస్తుందని మా గ్రామానికి ఓవర్ హెడ్ త్రాగునీటి ట్యాంక్ ప్రభుత్వం నిర్మించిన ప్రయోజనం లేదని అన్నారు. అధికారులు తూతూ మంత్రంగా కొన్ని రోజులు ట్యాంకర్ తో మంచినీటి సరఫరా చేసిన చేతులు తెలుపుకున్నారన్నారు. ట్యాంకర్ యజమాని కి డబ్బులు కపోవడంతో మంచినీటిని తోలేందుకు నిరాకరించడంతో వాయులుడ్ బిడికిలో నివసిస్తున్న ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నామని మహిళలు యువకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రానికి సమీపంలోని సుండుపల్లె గ్రామపంచాయతీ రెడ్లచెరువు (రవీంద్ర రెడ్డి కాలనీ)లో గత మూడు నెలలుగా తాగేందుకు గుక్కడు మంచినీళ్లు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అయితే ప్రభుత్వ బోరు మూడు నెలలు అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీంతోపాటు తిమ్మసముద్రం పంచాయతీ బురుజుకాడ రెడ్డివారిపల్లెలో సుమారు 40 కుటుంబాలు నివసిస్తున్నారు త్రాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు.

నర్సుల సమస్యలను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి) స్వచ్ఛంద ప్రసాద్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నర్సింగ్ అధికారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 11,500 మంది స్టాఫ్ నర్సులు గత 14 సంవత్సరాలుగా తమ సేవలు అందిస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్ చేస్తామని చెప్పి విస్మరించడం ఏమాత్రం సరికాదన్నారు. ఆస్పత్రులు, మెషినరీలు ఏర్పాటు చేయడం బాగున్నా వాటిని నిర్వహించే నర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. కరోనా సమయంలో స్టాఫ్ నర్సులు తమ ప్రాణాలను తెగించి విధులు నిర్వర్తించినా ప్రభుత్వం వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న రాష్ట్రంలోని 11,500 మంది స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని, లేనిపక్షంలో తమ ఆందోళనలో భాగంగా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కార్యాలయం ఎదుట నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి అంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు తారక రామారావు, పట్టణ కార్యదర్శి బి.మధులు సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నల్ల బ్యాడ్జీలతో ధరింపజేసి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3వ తేదీ నుంచి 10వరకు జరిగిన మున్సిపల్ సమ్మెలో జరిగిన చర్చల్లో అంగీకరించిన డిమాండ్లలో ప్రధానంగా పర్మినెంట్ కార్మికుల సంబంధించి సరెండర్ డే, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పది రోజుల్లో విడుదల చేస్తామని నమ్మబలికి నెల గడిచిన ఆ వైపు చర్యలు తీసుకోలేదని జీపీఎఫ్ ఖాతాల తెరవడం మూలన పడేసినటువంటి ప్రభుత్వాన్ని నిరసిస్తూ, అలాగే అదనంగా తీసుకున్న వర్కర్లను ఆప్కస్‌లోని ఎంటర్ చేయకపోవడం మరియు ఒప్పంద కార్మికులకు సంబంధించి రూ. 20వేలు, రూ. 24వేలు వేతనం చెల్లింపులకై అంగీకరించిన జీవోలు విడుదలలో పట్టి పట్టనట్లు ఉండడం మరియు ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించిన నేచర్ ఆఫ్ వర్క్‌లలో ఎంట్రీలలో జాప్యం చేయడాన్ని, యూనిఫాం, చెప్పులు, సబ్బులు, ఎన్ఎం ఆర్లను క్రమబద్ధీకరించి వేతనాలు చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తోందని కనుక ఫిబ్రవరి 13న రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల ఎదుట జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ నాయకులు ప్రమీళారాణి, గురుమూర్తి, బొజ్జా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన పలువురు కార్యకర్తలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాయచోటి నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గంలోనే గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి మండలాలు మరియు రాయచోటి టౌన్ కొత్తపేటకు చెందిన యువకులు , అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో, దుశాలవాళ్ళతో ఘనంగా సత్కరించారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కోరారు.

విజయవంతంగా ముగిసిన జయహో బీసీ సభ

ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక ఎర్రగుంట్ల ప్రధాన రహదారి సమీపంలోని అమరావతి కళ్యాణ మండపంలో సోమవారంజయహో బీసీ సభను తెలుగుదేశం శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి యువ నాయకుడు పుత్తా చైతన్య రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుతెలుగుదేశం పార్టీ స్థాపించారన్నారు ఆ సమయంలోనే బీసీలకు పునాది ఏర్పాటు అయిందని తెలిపారు. ఈనాడు తెలుగుదేశం అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్నారని గుర్తు చేశారు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కులాల వారీగా పనిముట్లను అన్ని గుర్తు చేశారు. ఈవైసిపి పాలనలో బీసీలను అణగా తొ క్కడానికి అడ్డదారులు తొక్కుతున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కమలాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. బీసీ సంక్షేమానికి విశిష్ట కృషి చేసేవారికి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా పెద్దపీట వేస్తామన్నారు అంతకుముందే జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పుత్తా సాయి నరసింహారెడ్డి బీసీ నాయకులు మేకల బాబు గంగాధర్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి. కాపు ప్రచార నాయకుడు దాదిరామయ్య రైతు సంఘం నాయకుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి బాషా ఆరు మండలాల బిసి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన సంతృప్త స్థాయిలో సాగుతోంది

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నూరు శాతం సంతృప్త స్థాయిలో ప్రజా సంక్షేమ పాలన సాగుతున్నందుకు గర్వంగా ఉందని.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ బాష అన్నారు. సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా... 12 వ డివిజన్ కార్పొరేటర్ సానపు రెడ్డి శివ కోటి రెడ్డి ఆధ్వర్యంలో పక్కీరు పల్లె సచివాలయం-02 ప్రాంతంలోని పక్కీర్ పల్లె ఎస్సీ కాలనీ, బ్రహ్మయ్య షెడ్, వెంకట సాయి నగర్, వాసుదేవ రెడ్డి నగర్ మరియు సరస్వతి నగర్ ప్రాంతాల్లోని నివాసాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 12వ డివిజన్ ప్రజలు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా, పెద్ద ఎత్తున ఊరేగింపుతో సాదర స్వాగతం పలికారు. అనంతరం స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ధి చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అహ్మద్ భాషా ఉమేర్ బాబు రెడ్డి,యువ నాయకులు షేక్ ఉమైర్, స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం -ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం

జమాఅతె ఇస్లామి హింద్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జమాఅతె ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేది నుండి 18వరకు నిర్వహిస్తున్న మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం-ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే ఉద్యమంలో భాగంగా నేడు పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాలులో భారీ బహిరంగా ఏర్పాటుచేయడం జరిగిందని జమాఅతె ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు షఫీవుల్లా తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో 11రోజుల పాటు రాష్ట్ర స్థాయి ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, యువత నేడు మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు జనాబ్ మౌలాన వలియుల్లాహ్, రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ హాజరు కానున్నారని తెలిపారు. కావున పట్టణ ప్రజలు కులమతాలకు అతీతంగా ఈ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మీడియా కార్య దర్శి పరీఫ్, సభ్యులు మహబూబ్ ఖాన్ పాల్గొన్నారు.

కాపు, బలిజలను రాజకీయంగా అణగదొక్కుతున్న జగన్

రాష్ట్ర కాపునాయకుడు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల పిచ్చి పరాకాష్టకు చేరిందని అందుకు నిదర్శనం నిన్న జరిగిన రాజ్యసభ సీట్లలో మూడు సీట్లు ఉంటే రెండు సీట్లు రెడ్లకు ఇవ్వడం చాలా దుర్మార్గమని బలిజలను, కాపులను రాజకీయంగా జగన్ అణిచివేస్తున్నారని రాష్ట్ర కాపునాయకుడు, ఒంటిమిట్ట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు అన్నారు. సోమవారం బొబ్బిలిరాయుడు విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో తన సొంత రెడ్డి సామాజిక వర్గానికే పెద్దపీట వేశారని దుయ్యబట్టారు. జగన్ చెబుతున్న సామాజిక న్యాయం ఎక్కడ అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను కంటే రెడ్డి సామాజికవర్గానికే ఎక్కువ విలువనిస్తున్నారన్నారు. ముందు జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యసభ సీట్లు ఒక ఎస్సీవర్గానికి, ఒక బలిజ వర్గానికి, ఒక రెడ్డి వర్గానికి ఇస్తానని మోసం చేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాయలసీమలో ప్రధానమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరాని శ్రీనివాస్‌కు రాజ్యసభ సీటు ఇస్తున్నట్లు తొలిగా జగన్ ప్రకటించారని తరువాత తన సొంత సామాజిక వర్గానికి చెందిన మేడా రఘునాథరెడ్డికి కేటాయించడం దుర్మార్గమైన చర్యన్నారు. ఇలాంటి కుల పిచ్చి వ్యక్తులు ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఇలాంటి వ్యక్తికి ముఖ్యమంత్రిగా ఉండే అర్హత లేదని వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేరోజులు దగ్గరపడ్డాయని జగన్ లోటస్‌పాండ్‌కు పరిమితమవుతారన్నారు. రాబోవు రోజుల్లో టీడీపీ, జనసేన కూటమితో రాజంపేట పార్లమెంటు, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థుల జెండా ఎగురవేస్తామన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ముందుకు వెళ తామని కడప పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సుధాకర్ బాబు వెల్లడించారు. అధికార ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాయని, వారి తప్పులను ఎత్తిచూపుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట చతుష్టయ పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌డి విజయ జ్యోతి, నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం శర్మ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ పూల నజీర్ శామలమ్మ మధు రెడ్డి పాలగిరి శివ కదిరి ప్రసాద్ గౌడ్ అరిపుల్ల, నరసింహారెడ్డి, ఉత్తన్న, కృష్ణారెడ్డి, కేతిరెడ్డి, తిరుపాల్ రెడ్డి, పుష్పరాజు, నాగూర్, యేసయ్య, రాజేష్, జిలాని భాష, రామాంజనేయులు, పీర్ల రషీద్, శ్రీకాంత్, శివ, చిన్నపరెడ్డి, అచ్యుత రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిన యువత

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్)లో రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో నందలూరు మండలం నాకినేని పంచాయతీ లోని బలిజపల్లెగ్రామం మరియు నందలూరు అరవపల్లి కు చెందిన కొంత మంది యువత పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు మరియు యల్లటూరు శ్రీనివాస రాజు నాయకత్వాన్ని బలంగా నమ్మి 20 మంది జనసేన పార్టీ లో చేరారు. అందరికీ జనసేన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన యల్లటూరు శ్రీనివాస రాజు. ఈకార్యక్రమంలో కోసన నందు, రాజేష్, కుమార్, చెరువుపల్లి హరి, సిద్దు, శ్రీను, శ్రీహరి, శివ, నరేంద్ర, చిన్న, పుత్తా మోహన్, బోనాసి వంశీ, వర్ల కార్తిక్, మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి, భారతాల ప్రశాంత్, తిప్పాయపల్లె ప్రశాంత్, వెంకటసుబ్బయ్య, మహేష్, సునీల్ గౌడ్, నాని, శ్రీకాంత్, వంశీ, కార్తిక్, చంద్రశేఖర్, మోహన్, హరి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు టికెట్ బీసీలకు కేటాయించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు టికెట్ బీసీలకు కేటాయించాలని, ఆ దిశగా రాజకీయ పార్టీలు ముందడుగు వేయాలని చెన్నా సరళాదేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పద్మశాలీయ కళ్యాణమండపంలో బీసీ నాయకులు గొర్రె శ్రీనివాసులు, బొర్రా రామాంజనేయులు, సంధు శివనారాయణ, బాలకృష్ణ తదితరులు సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చెన్నా సరళాదేవి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప బీసీలకు రాజ్యాధికారంలో చోటు దక్కకపోవడం బాధాకరం అన్నారు. బీసీలలోని అన్ని కులాలు అన్ని సంఘాలు ముక్త కంఠంతో బీసీలకు సీట్లు కేటాయించాలని కోరడం జరుగుతున్నదని అన్నారు. ప్రొద్దుటూరు సీటును బీసీలకే కేటాయిస్తే ఈ ప్రాంతాన్ని మోడల్ సిటీగా చేస్తామని తెలిపారు. న్యాయవాది గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో బీసీల ప్రాణాలకు, వారి ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. నందం సుబ్బయ్య హత్య మొదలు, పాణ్యం సావిత్రమ్మను బెదిరించడం జరిగిందన్నారు. అలాగే బీసీల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం రావాలంటే ఐక్యతతోనే సాధ్యమవుతుందని అన్నారు. బొర్రా రామాంజనేయులు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, చట్టసభలలో సీట్లు కేటాయించాలన్నారు. బీసీలలో సమర్థులు ఉన్నారని అన్నారు. బీసీలు అన్ని రంగాలలో రాణిస్తుంటే రాజకీయ రంగంలో కూడ రాణిస్తారని అన్నారు. ఈనెల 18వ తేదీ ఆదివారం ఉదయం 11గంటలకు స్థానిక టీటీడీ కళ్యాణమండపంలో బీసీల ఆత్మీయసభ నిర్వహిస్తున్నామని ఈ సభలో జిల్లాలోని నలుమూలల నుండి బీసీ నాయకులు, బీసీలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

టీడీపీలో 50 కుటుంబాలు చేరిక

ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం - ఇన్‌ఛార్జి భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని సుందరయ్య నగర్‌కు చెందిన సుమారు 50 కుటుంబాలు సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. నియోజకవర్గ పార్టీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భూపేష్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తానని పాతవారితో సమానంగా చూస్తానని హామీ ఇచ్చారు. జరగనున్న ఎన్నికల్లో తెదేపా విజయానికి శక్తివంచన లేకుండా శ్రమించాలని సూచించారు. నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారు కె.ఈశ్వరయ్య, ఎం.చెన్నయ్య, కె.బాలు, మల్లికార్జున, పి.ప్రసాద్, వల్లి, రామచంద్ర, లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి, సుదర్శన్, కుళాయప్ప, వేణు, గిరి, నాగరాజు, జి.వీరయ్య, జి.బాబు, శివ, శివశంకర్, వి.నాగరాజు, చంద్ర, వాసు, మల్లి, ఎం.రమేష్, ఎం.సాల్మన్, బి.విజయ్, వెంకటశివ, రాజేష్, జయచంద్ర, దేవతో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల పార్టీ పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు మోహన్, భాస్కర్, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాస్తవాలను వక్రీకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

సీఐ శంకర్‌రెడ్డికి వైసీపీ వినతి

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నెలకొల్పే విషయంలో వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం సీఐ శంకర్‌రెడ్డికి వైసీపీ విన్నవించింది. ఆ మేరకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ సీఐకి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణ సుందరీకరణలో భాగంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణ విషయంలో టీడీపీ నాయకులు, మరికొన్ని యూట్యూబ్ చానళ్లు చేసిన అసత్య ప్రచారాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐని కోరామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జెసిఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లె కిశోర్, దేరంగుల చంద్రమౌళి, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి,, నాయకులు డానియల్, కృష్ణమూర్తి, ప్రశాంత్, సంపత్, ఆగరాజులు ఉన్నారు.

చంద్రబాబును సిఎం పీఠంపై కూర్చోపెట్టడమే మా లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి పీఠం పైన కూర్చోపెట్టడమే మా లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు నగిరిపాటి రేవతి పేర్కొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అధ్వర్యంలో సోమవారం కె.బుడుగుంటపల్లి, బొజ్జావారి పల్లి, వెంకటరెడ్డిపల్లి ఆనంత రాజుపేట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. రేవతి ఇంటింటికి వెళ్లి మహిళలను, ఇంటి యజమానులను ఆప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే శక్తి సామర్థ్యాలు మేధాశక్తి ఒక్క చంద్రబాబు నాయుడు కే తప్ప మరెవ్వరికీ లేదన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. టిడిపి నాయకులు యామల సిద్దేశ్వర, కొమ్మా శివ, తేనేపల్లి చిన్న, నగిరిపాటి సుబ్రమణ్యం, వల్లెపు శివకుమార్, ఆవులకుంట మణి, తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమైన నాయకులకు రేవతి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పురవీధుల నందు అంగళ్లు ముందుకొచ్చి భక్తులకు ఇబ్బందిగా మారడంతో ఎస్సై విద్యాసాగర్, ఆలయ ఫిట్‌పర్సన్, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తన సిబ్బందితో కలిసి పురవీధుల్లో గతంలో డ్రైనేజి కాలువపైన అంగళ్లకు అనుమతి ఉందని, రోజురోజుకు కిందికి రావడం గుడారాలు ఏర్పాటుచేసుకోవడం, అంగళ్ల ముందు తోపుడు బండ్లు, కుర్చీలను వేసి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందిగా మారడంతో పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని అంగళ్లను డ్రైనేజ్ కాల్వలపై పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వావిలకొలను జయంతి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: ఆంధ్రా వాల్మీకి వావిలకొలను సుబ్బారావు జయంతి సందర్భంగా టీటీడీ అధికారులు శృంగిశైలం మీద ఉన్న వావిలకొలను సుబ్బారావు ఆశ్రమంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. వావిలకొలను సుబ్బారావు కోదండరామాలయానికి ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వావిలకొలను సుబ్బారావు టెంకాయ చిప్ప చేతపట్టుకొని ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి ఒంటిమిట్ట రామాలయాన్ని శిథిలావస్థలో ఉన్నప్పుడు జీర్ణోద్ధరణ చేసిన వ్యక్తి వావిలకొలను సుబ్బారావు అన్నారు. వావిలకొలను సుబ్బారావు భద్రాచలంలో రామునికి గోపన్న ఏం చేయించారో అలాంటి వస్తువులే మూడు వజ్ర కిరీటాలు, పిడిబాకు వంటివి చేయించిన ఘనత వావిలకొలను సుబ్బారావుకే దక్కుతుందన్నారు. ఇలాంటి వ్యక్తిని ప్రతి రోజు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మేడా నామినేషన్ కార్యక్రమంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి సోదరుడు ఎం ఆర్ కె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత మేడా రఘునాథరెడ్డిని రాజ్యసభకు ఎంపిక చేయడంతో సోమవారం నామినేషన్ సందర్భంగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డితోపాటు వైఎస్ఆర్సిపి సీనియర్ వైసీపీ నాయకులు పిసి యోగేశ్వర్ రెడ్డి, తంబెళ్ళ వేణుగోపాల్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి కలిశారు. అనంతరం రాజ్యసభ అభ్యర్థులకు బీ-ఫారాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మేడా రఘునాథరెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పిసి యోగేశ్వర్ రెడ్డి, తంబెళ్ళ వేణుగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

చిరంజీవిని కలిసిన సయ్యద్ అహ్మద్

విశాలాంధ్ర - సుండుపల్లె: 50 సార్లు రక్తదానం చేసినందుకు ప్రత్యేకంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు. 14ఏండ్ల క్రితం చిరంజీవి రక్తదానాల గురించి తన సినిమా పాటల క్యాసెట్లలో విని తన తండ్రి ప్రోత్సాహంతో ఈ రక్తదానం మొదలుపెట్టినట్లు తెలిపారు. 50 సార్లు రక్తదానం చేయడం జరిగిందని, 250కి పైగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు, 50వేల మందికి పైగా ప్రత్యక్షంగాను పరోక్షంగాను రక్తం అందించడం జరిగిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

Tender Notice No. 15/EE/RIC/KDP/2023 -24 dated: 12.02.2024

వైఎస్ఆర్ జిల్లా యందు 165.71 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 08 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 15.02.2024 టెండరు స్వీకరణకు చివరి తేది 17.02.2024 మ॥ 3.30 గంటల వరకు.

మిగతా వివరములకుకార్యాలయ పనివేళ యందు సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

కార్యనిర్వాహక ఇంజనీర్.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని వెంకటాపురం సచివాలయ పరిధిలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి, సివిల్ సప్లై డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డులో..

పట్టణ పరిధిలోని 23వ వార్డు అంకాలమ్మపేట సచివాలయ పరిధిలో సోమవారం చేయూత కార్యక్రమం నిర్వహించారు. చేయూత కార్యక్రమం గురించి ఆ ప్రాంత ప్రజలకు కౌన్సిలర్లు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండలరావు, లక్ష్మీప్రసన్న, లక్ష్మీభార్గవి, జెసిఎస్ కన్వీనరు చంద్రమౌళి, వైసీపీ నాయకులు దశరథరామిరెడ్డి, సంపత్, రమేష్, కేశవ, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యుసిఐఎల్‌లో భద్రతా వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం మబ్బుచింతలపల్లి సమీపంలోగల తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్టులో భద్రతా వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఇక్కడ 2008లో యురేనియం ప్రాజెక్టులో తవ్వకాలు మొదలయ్యాయి. ప్రాజెక్టు ఏర్పడిన సుమారు 16 సంవత్సరాల తర్వాత తొలిసారిగా భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 18వ తేదీ వరకు భద్రతా వారోత్సవాలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. ప్రారంభమైన భద్రతా వారోత్సవాలను మైన్స్ జనరల్ మేనేజరు ఎమ్ఎస్ రావు, ఎస్ఎమ్ఎస్ఐ వైస్ ప్రెసిడెంటు కెఆర్ రావులు జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా ఏజెంటు కిశోర్ భగత్,, మైన్స్ మేనేజరు శేఖరంబాబు, భద్రతా అధికారి చంద్రశేఖర్‌లు భద్రత గురించి వివరించారు. ఎమ్ఎస్ రావు మాట్లాడుతూ జాతీయ తుమ్మలపల్లి మైన్స్‌కు రెండు సార్లు అవార్డు లభించిందన్నారు. మైన్స్‌లో పనిచేసే ప్రతి ఒక్కరూ సురక్షా నియమాలను పాటించాలన్నారు. పాటించాల్సిన నియమాలను వారోత్సవాల సందర్భంగా తయారు చేసిన మోడల్స్‌ను విశదీకరించారు. కార్యక్రమంలో ఎస్ఎమ్ఎస్ఐ సివిల ఎస్ఎమ్ ఖలీల్, అధికారులు చటర్జ, శ్రీకాంత్, మోహన్‌రెడ్డి, నీన్నఉమార్‌రెడ్డి, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

పాలిమేరుపల్లిలో పల్లెకి పోదాం

విశాలాంధ్ర సుండుపల్లె: పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం పొలిమేరపల్లి గ్రామంలో తిరిగి కేంద్రంలో ఉన్నటువంటి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి అనేక సంక్షేమ పథకాల గురించి కరపత్రాలు పంచడంతోపాటు వివిధ రకాల పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి వెంకటరామరాజు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబరు సుబ్బరాజు గారు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నాగముని గ్రామంలో ఉన్నటువంటి ఓబీసీ మండల అధ్యక్షులు గొడ్డెండ్ల శ్రీనివాసులు మరియు బి రామచంద్రప్ప నాయుడు రెడ్డప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని, వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తి వెలుగులోకి వస్తుందని ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటి డైట్ విద్యా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఇన్స్పైర్ మానక్ ప్రాజెక్టుల ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ సైన్స్ పండగ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్ననాటి నుండే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు సాన పెట్టే విధంగా ఉండాలన్నారు. వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్ తోనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా విద్యార్థులు పరిశీలించటం అలవాటు చేసుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చన్నారు. అనంతరం డైట్ ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ గురువుల పైనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని, చిన్ననాటి నుండే విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. విద్య అంటే కేవలం మార్కుల సాధనే కాదని, జ్ఞానం, నూతన పరిశోధనల పట్ల జిజ్ఞాస పెంచుకోవటమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహా రెడ్డి, డిసిఇబి సెక్రెటరీ నాగ మునిరెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, ఏఎంఓ రామకృష్ణ, ఎంఈఓ బాలాజీ నాయక్, జిసిడిఓ రాధ, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా అసిస్టెంట్ సైన్స్ ఆఫీసర్ రామచంద్ర, అప్కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, అప్కాస్ట్ అకాడమిక్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5157 సర్వే నంబర్‌లోని భూమిని పేదలకు పంచాలి:సిపిఐ

విశాలాంధ్ర-గోపవరం : మండలంలోని కొత్త రేఖలకుంట, ఎస్ రామాపురం, బుచ్చనపల్లి, కొత్త చెట్టువారిపల్లె, రాసాయిపేట, చెన్నారం, బెడుసు పల్లె పిపి కుంట ఈ నిరుపేద కుటుంబాలకు మూడు సెంట్లు జాగా ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేక దఫాలుగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయాక పేద ప్రజలే స్వచ్ఛందంగా గుడిసెలు వేసుకుంటూ ఉంటే వైసిపి నాయకులకు కట్టబెట్టేటందుకు వీఆర్వో ప్రయత్నిస్తున్నాడని ఆయనపై చట్ట బరువైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గుడిసెలు వేసుకుంటూ ఉంటే ప్రభుత్వం అధికారులు విఆర్ఓ వెంకటేశులు, విఆర్ యు ఆంజనేయులు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఆ భూమిని పేదలకే పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి పిసి యం రాజు, గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, ఏపీ రైతు సంఘం నాయకులు గోపురం, మండల కార్యదర్శి ఖాదర్బాషా, చిన్న పెంచలయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి భూపేష్ కే సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : నియోజకవర్గం లో అభివృద్ధి జరగాలంటే భూపేష్ తోనే సాధ్యపడుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి జ్యోతి, తల్లి సరస్వతి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని బెస్త వేముల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారని, మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు సూర్య పెద్దిరాజుయాదవ్ , కొండయ్య, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, పాపిరెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి, రెగడిపల్లె నారాయణ రెడ్డి, బాలరాజు యాదవ్, నీలకంఠ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్,ఉమాదేవి, వెంకటలక్ష్మమ్మ, అభిమానులు, పాల్గొన్నారు.

గ్రీవెన్ సెల్ అర్జీదారులకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రతి సోమవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్ పికార్యాలయాల కు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో 47 వ వారానికి చేరుకుంది. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన , నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తున్నారు.

వివాహ వేడుకలలో సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : నియోజక వర్గ కేంద్ర పరిధిలోని వీరపునాయని పల్లె మండలం పాలగిరి గ్రామానికి చెందిన బూచుపాటి చంద్రమోహన్ వారి కుమార్తె ఆహ్వానం మేరకు తెలుగుదేశం రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశిభట్ల సాయినాథ్ శర్మ సోమవారం వేంపల్లి నగరంలోని షాది ఖాన్ ఫంక్షన్ నూతన లక్ష్మీదేవి,పాలెటి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

బి.మఠం తహసీల్దార్‌గా శ్రీనివాసులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల రెవెన్యూ తహసీల్దార్‌గా శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ బదిలీల్లో భాగంగా బ్రహ్మంగారి మఠంలో పనిచేస్తున్న తహసీల్దార్ సువర్ణదేవిని జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ చేయడంతో ఆమె స్థానాన్ని భర్తీ ఎన్నికల కమీషనర్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా నుంచి బి.మఠం తహసీల్దార్‌గా శివరామన్ గత వారంలో బాధ్యతలు చేపట్టి తిరిగి ఆయన ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానాన్ని ముద్దనూరు తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులును బి.మఠం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బూతుల వారీగా వివరాలను అధికా రులతో తెలుసుకుంటానని అన్నారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించు కున్నారు. ఆయనకు దేవస్థానం సిబ్బంది మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సాంబ శివారెడ్డి, ఇంచార్జ్ ఆర్ఐ కాశిరెడ్డి, వీఆర్ఓలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన జెండా ఎగురవేయడమే లక్ష్యం

మినీ వారాహి ప్రారంభోత్సవంలో అతికారి దినేష్

విశాలాంధ్ర-రాజంపేట : రాజంపేట నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సోమవారం దినేష్ జనసేన నాయకులతో కలిసి మినీ వారాహిని అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా మన్నూరులో గల యల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి జనసేన పార్టీ కార్యాలయం నుంచి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు అమ్మవారికి అమ్మవారికి సమర్పించారు. అనంతరం మినీ వారాహికి పూజలు చేసి భారీ జనశ్రేణుల మధ్య అతికారి దినేష్ ఊరేగింపుగా యల్లమ్మ దేవలయం నుంచి జనసేన కార్యాలయానికి జన సందోహంతో బయలుదేరారు. మార్గ మధ్యంలో జనసేన పార్టీ మండలాల నాయకులు భారీ గజమాలను ఏర్పాటు చేసి క్రేన్ ద్వార అతికారి దినేష్ ను సత్కరించారు. అనంతరం జనసేన కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మాట్లాడుతూ రాజంపేట జనసేన అడ్డా అని., ఇక్కడ జనసేనను గెలిపించుకొని పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని అన్నారు. అతికారి దినేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి మండలాన్ని మినీ వారాహి ద్వారా సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ వారికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. జనసేన జెండాను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజల పక్షాన పోరాడిన ప్రతి నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన మాట్లాడుతూ రాయలసీమ ఆడబిడ్డలు చైతన్యంతో ముందుకు వచ్చి భావితరాల భవిష్యత్తును కాపాడుకునే దిశగా అడుగులు వేయాలని కోరారు. మహిళలను కించపరిచే విధంగా వ్యక్తిగత విమర్శలు చేస్తున్న అధికార వైసీపీ అహంకారాన్ని తుంచే విధంగా గట్టి తీర్పును ఇవ్వాలని కోరారు. అనంతరం జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శులు ముఖరం చాన్, తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ పోగ్రం జోన్-1 కన్వీనర్ జోగినేని మణి, సిద్దవటం సర్పంచ్ ఓబులయ్య, రాజంపేట నియోజకవర్గ నాయకులు కొట్టే శ్రీహరి, గుగ్గిళ్ళ నాగార్జున, పోలిశెట్టి శ్రీనువాసులు, జిగిలి ఓబులేసు, ఉపేంద్ర, వీరమహిళలు వరలక్ష్మి, కొట్టే మణెమ్మ, భారీ సంఖ్యలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి అవమానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ భారత దేశానికే దిశా దశ అయినటువంటి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు అవమానం జరిగిందని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య అన్నారు. పులివెందులలో మీ తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో కేవలం ఆరేళ్ల ముఖ్యమంత్రి గా పనిచేసిన రాజశేఖర్ రెడ్డి విగ్రహం కింద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం దారుణమని అన్నారు . అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆయన విగ్రహాలు ఇతర దేశస్తులు కూడా నిర్మించుకున్నారు. భారతదేశం లో ఆయన రాసిన రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటించే ఈ భారతదేశ ప్రభుత్వాలు ఎవరు మారినా ఆయన పేరును స్మరిస్తు ఉంటా రన్నారు. అలాంటి మహనీయుడు విగ్రహాన్ని అవమానించడం అహంకారానికి నిదర్శనం అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధులు ఆగ్రహించక ముందే మీరు ఆ విగ్రహాన్ని తొలగించి ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి చెంపలు వేసుకోవాలి అన్నారు. బడుగు బలహీన వర్గాల జాతి ప్రజలు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని జగన్మోహన్ రెడ్డి అహంకారాన్ని అనిచివేసే విధంగా రాబోవు ఎలక్షన్లో గట్టిగా బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలని డిమాండ్ చేశారు.

శ్రీ రెడ్డి కౌశిక కార్ల షోరూం ప్రారంభం

ప్రారంభించిన మేయర్ కుమారుడు కే అమరేష్ (ఋషి)

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నూతన నూతనంగా శ్రీ రెడ్డి కౌశిక కార్ల షోరూం ను సోమవారం కడప నగరంలోని మద్రాస్ రోడ్డు పాత బైపాస్ వద్ద పాత బైపాస్ వద్ద కడప నగర మేయర్ కే.సురేష్ బాబు కుమారుడు కే.అమరేష్ ఋషి ప్రారంభించారు. కార్ల షోరూం యజమాని టి సురేష్ బాబు మాట్లాడుతూ అన్ని రకాల కంపెనీలకు సంబంధించిన సెకండ్స్ కార్లు అమ్మబడునని కేవలం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన కార్లు మాత్రమే అమ్ముతామని తెలిపారు. నూతనంగా రెండో బ్రాంచి ప్రారంభించామని 2013లో చిన్న చౌక్ లో బ్రాంచ్ మొదటి బ్రాంచ్ కార్ల షోరూం ప్రారంభించామని, కార్ల అమ్మకంలో 20 సంవత్సరాల పై అనుభవం ఉందని తెలిపారు. కొనుగోలుదారులకు ఫైనాన్స్ సౌకర్యం కూడా కల్పించబడునని కడప నగర ప్రజలకు, జిల్లా ప్రజలకు అందరికీ అందుబాటులో తమ షో రూమ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధువులు, మిత్రులు గోపాల్ రెడ్డి, మణి, భూషన్ రెడ్డి, శ్రీనివాసులు, శివరాం రెడ్డి, లోకేష్ నాయుడు, రంగయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన చిత్తా రవిప్రకాష్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కర్నూల్లో నిర్వహించిన సూపర్ సెవెన్ క్రికెట్ ఛాంపియన్షిప్ 2024 కు పోరుమామిళ్ళ సెయింట్ ఆంటోనీస్ హైస్కూల్ తరపున స్టేట్ క్రికెట్ అసోసియేషన్కు ఆడిన చరణ్ తేజ్, గురుదీప్ అనే ఇద్దరు విద్యార్థులు నేషనల్ క్రికెట్ అసోసి యేషన్కు సెలెక్ట్ అవ్వడం జరిగింది. రంగసముద్రం సర్పంచ్, ఎంటీఎఫ్ అధినేత డాక్టర్ చిత్త రవి ప్రకాష్ విద్యార్థులను అభినందించి సర్టిఫికేట్ అందించడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపల్ చిత్త సునందా రెడ్డి అభినందనలు తెలుపుతూ అతి తక్కువ కోచింగ్తోనే తమ విద్యార్థులు అసోసియేషన్కు సెలెక్ట్ అవ్వడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. స్పోర్ట్స్లో మరింత ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని క్రికెట్ కోచ్ అయిన స్కూల్ పీఈటీ టీచర్ని ప్రశంసిస్తూ ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన సంక్షేమ ఫలాలు

బిజెపి కడప పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు గ్రామ గ్రామాన చేరడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం అభినందనీయమని బీజేపీ కడప పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా కడప నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా గ్రామ,గ్రామాన పర్యటించడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా బిజెపికి మంచి ఆదరణ లభిస్తుంది అన్నారు. జిల్లాలో 740 గ్రామ పంచాయతీలు ఉండగా అరకొరగా తప్పమిగిలిన అన్ని పంచాయతీల్లో పర్యటించడం జరిగిందన్నారు. తాము ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా తమకు తాముగా కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలను తెలియజేస్తున్నారన్నారు. ముఖ్యంగా కరోనా విపత్తులో ఒక రూపాయి తీసుకోకుండా ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించిన ఘనత మోదీదే అన్నారు. ఆ సమయంలో ప్రాణాలు నిలబెట్టిన కరోనా వ్యాక్సిన్, ఉచిత బియ్యం గురించి ప్రతి ఒక్కరూ తమ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు ఇటీవల అయోధ్యలో ప్రారంభించిన రామమందిరం ప్రధాని మోదీ వల్లనే నెరవేరిందని ప్రజలు ముక్తకంఠంతో తెలియజేస్తున్నారన్నారు. ఇటువంటి తరుణంలో కేంద్రంలో మూడవసారి, రాష్ట్రంలో తొలిసారిగా బీజేపీ ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రజలు తమవంతుగా సహకారం అందించాలని కోరుకుంటు న్నామన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేపీ నాయకులు, ఆ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో నమోదైన బోగస్ ఓట్లపై విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వైసీపీ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో వైసీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరునామాతో సంబంధంలేని కొత్త వ్యక్తులను ఓటర్లుగా నమోదు చేశారన్నారు. అటువంటి వాటిపై సమగ్ర విచారణ జరిపించి ఇందుకు నమోదుకు ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్రెడ్డి, జెసిఎస్ ఇన్చార్జిలు పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, ఆయకులు సంపత్, నాగరాజు, సుభాష్, ప్రశాంత తదితరులు ఉన్నారు.

పోలింగ్ ఏజెంట్లను నిలుపుతాం: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో కాంగ్రెస్పార్టీ తరుపున ఏజెంట్లను నిలుపుతామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోగుల రమేష్, మండల నాయకులు నరసింహారెడ్డి, తిరుపాల్రెడ్డిలు పేర్కొన్నారు. ఈ విష యమై వారు సోమవారం డిసిసి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డిల సహకారంతో ప్రతి పోలింగ్ బూత్కు కాంగ్రెస్ తరుపున ఏజెంటు ఉంటారన్నారు. అలాగే ప్రత్యర్థి పార్టీ నాయకులు ఆగడాలను సమర్థవంతంగా ఎదుర్కొంటామన్నారు. పోలింగ్ బూత్ల వారిగా ఓటర్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారన్నారు. టీడీపీ జనసేన కూటమి, వైసీపీ, బిజెపి పార్టీలకు సమానంగా పోలింగ్ ఏజెంట్లను నిలిపేందుకు అధిష్టానం సిద్దంగా ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు.

రహదారి నిబంధనలపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: రహదారి నిబంధనల విషయమై సోమవారం ఎంవిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం చేపట్టారు. 35వ జాతీయ భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. గూడ్సు క్యారేజీ డ్రైవర్లు, ఆటోడ్రైవర్లకు రహదారి భద్రత, నిబంధనలు తదితర అంశాలను ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు అలాగే లైసెన్సు, అధికలోడు వల్ల కలిగే దుష్ప్రయోజనాలు తదితర అంశాలపై డ్రైవర్లకు ఎంవిఐ బివి ప్రసాద్ అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు రహదారి నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

మున్సిపల్ కార్మికులు ఆందోళన

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రరిసురేష్ కుమార్, మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గత సమ్మె కాలపు జీవోలను వెంటనే రిలీజ్ చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ఈరోజుటికీ అసెంబ్లీ సమావేశాలు పూర్తి అయిన సందర్భం లో మున్సిపల్ కార్మికుల సమస్యలపైన ఎటువంటి జీవో రిలీజ్ కాకుండా పోవడంతో మున్సిపల్ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగామదనపల్లి మున్సిపాలిటీలో గతంలో 27 మంది ఇంజనీరింగ్ భాగంలో చేసిన కార్మికులను వెంటనే విధుల్లో తీసుకోవాలన్నారు.30వ తారీఖున సమావేశంలో దళిత కుటుంబాలకి అన్యాయం జరిగిందని ఆ న్యాయం చేయాలని ఎవరైతే చనిపోయి రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకి స్థానం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు. పృథ్వీరాజ్. మధు. వాసు.లోకేష్.శ్రీనివాసులు. భాస్కర కమిటీ సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె బీజేపీ పట్టణ అధ్యక్షుడుగా బర్నేపల్లె రవికుమార్

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ :భారతీయ జనతా పార్టీ మదనపల్లె పట్టణ అధ్యక్షుడు గా బర్నేపల్లె రవికుమార్ ను నియమిస్తూ రాజంపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బర్నేపల్లె రవికుమార్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ తన మీద నమ్మకం తో పట్టణ అధ్యక్షుడు గా నియామకమవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.రాబోయే మదనపల్లె అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని.. మదన పల్లెలో బీజేపీ జెండా ఎగరా వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ టీడీపీకి ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని చెప్పారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్‌కు రాజంపేట బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి.. యల్లంపల్లె ప్రశాంత్ కు ..పార్టీ నాయకులకు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-రామసముద్రం :మండలంలోని మూగవాడి పంచాయతీ గొల్లపల్లి గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ జీర్ణోధారణ విగ్రహ ప్రతిష్ట జరిగింది సోమవారం ఉదయం ఐదు గంటలకు కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహం పున ప్రతిష్టాపన జరిగింది ఆలయ ధర్మకర్తలు మానె సుజ్ఞాన మూర్తి పావని కుటుంబ సభ్యులు వైభవంగా ప్రతి స్థాపన చేశారు స్వామి అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు అభిషేకాలు చేశారు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు.

త్యాగానికి చిహ్నం రమాబాయి అంబేద్కర్

తెలుగుకోకిల భూదేవికి ఘన సన్మానం

విశాలాంధ్ర-మదనపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి జయంతోత్సవాల్లో భాగంగా, ఆదివారం మదనపల్లె పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదర్శ గురుకుల పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. భారతీయ అంబేద్కర్ సేన (బాస్) వ్యవస్థాపకుడు పిటియం. శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయిని తెలుగుకోకిల భూదేవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వసుంధర, ప్రజాకవి పోతబోలు రెడ్డెప్పలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా మాతా రమాబాయి, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలను రంగురంగుల పూలతో అభిషేకించి, దీప ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాతా రమాబాయి బయోగ్రఫీ తోపాటు ఆమెపై ప్రజాకవి పోతబోలు రెడ్డెప్పచే రాయబడి, తెలుగు కోకిల భూదేవిచే గానం చేయబడి, భారతీయ అంబేద్కర్ సేనచే రూపొం దించబడిన పాటను ఎల్.ఈ.డీ స్క్రీన్ పై డిస్ప్లే చేసి విద్యార్థులకు చూపించారు. బుద్ధ, పూలే, అంబేద్కర్, రమాబాయిలపై గాయకులు పలు పాటలు పాడారు. తదుపరి మాతా రమాబాయిని ఉద్దేశించి ప్రిన్సిపాల్ వసుంధర, బాస్ నేతలు శివప్రసాద్, రెడ్డెప్ప, చంద్రయ్య, లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అంబేద్కర్ ఉన్నత విద్యను, తన శక్తి సామర్థ్యాలను కొనసాగించడంలో అయన సతీమణి రమాబాయి పోషించిన పాత్ర అనుపమానమైనదని కీర్తించారు. అనంతరం తెలుగుకోకిల భూదేవిని బాస్ నేతలు, పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. గాన ప్రపంచంలో ఆమె ప్రతిభను, ప్రస్థానాన్ని వివరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో బాస్ కోశాధికారి నీరుగట్టి రమణ, గ్రామజ్యోతి సొసైటీ అధ్యక్షురాలు బి.సుభద్ర, వివేకానంద ఆశయం ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, భాను, గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ లతోపాటు బాస్ నాయకులు బురుజు రెడ్డిప్రసాద్, తలారి కృష్ణ, యోగేంద్ర, రాజేష్, చంద్ర, కిరణ్, ఆటో యూనియన్ నాయకుడు శ్రీరాములు, గాయకులు సుభాషిణి, వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మండల కేంద్రంలోని చేలంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 5 వార్డులో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదో వార్డులోని దాదాపు 100 కుటుంబాల పైన పేదల నివసిస్తున్న వారికి సమీపంలో ఎక్కడ కూడా అంగన్వాడి కేంద్రం లేకపోవడంతో గర్భవతులు చిన్నపిల్లలు బాలింతలు పౌష్టికాహారం సరిగ్గా అందక అనారోగ్య సమస్యల తో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి అంగన్వాడి కేంద్రం కేటాయింపుకు చరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు సుబ్బమ్మ నసీబ్ జాన్ సనా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యసభకు వైసిపి అభ్యర్థుల నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఈ నెల 27వ తేదీన జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు వైఎస్ఆర్ సిపి అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అసెంబ్లీ కార్యదర్శికి వైసీపీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డిలు తమ నామినేషన్ల పత్రాలను సమర్పించారు. సోమవారం అసెంబ్లీలో రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారైన సంయుక్త కార్యదర్శి యం.విజయరాజు వద్ద వారి నామినేషన్లను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అభ్యర్థుల వెంట రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ ఎంపి విజయసాయి రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ సత్రానికి స్థలం మంజూరు చేయించండి

రాయలసీమ అగ్ని వన్నెకుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు ఏ.బలరాం

విశాలాంధ్ర-పీలేరు: శ్రీశైలం పుణ్యక్షేత్రంలో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ సత్రము కొరకు స్థలం మంజూరు చేయించాలని పీలేరుకు చెందిన రాయలసీమ అగ్ని వన్నెకుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు ఏ.బలరాం కోరారు. విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరీ నీ మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో అగ్నివన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానికి సత్రము నిర్మించుకొనుటకు స్థల%శీ% మంజూరు జరిపించడంలో చొరవ తీసుకోవాలని మరియు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అగ్ని వన్నెకుల క్షత్రియ జాతీయ అధ్యక్షులు నాగడి సాంబశివరావు, రాయలసీమ ప్రాంత అగ్నివన్నెకుల క్షత్రియ సేవా సంఘం కోశాధికారి గోపికృష్ణ,నెల్లూరు శాఖ కార్యదర్శి జ్ఞానేశ్వర్ రావు,నెల్లూరు శాఖ యూత్ఫోర్స్అధ్యక్షులు అనిల్, నాయకులు నరసింహులు,జనార్ధన్,మునీశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో యన్‌బిఏ అక్రిడేషన్‌పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ పార్క్ సెల్ వారు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను యెన్ బి ఏ ఆసీక్రెడిటేషన్ పైనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ.మల్లిగా, ప్రొఫెసర్ అండ్ హెడ్, డిపార్ట్మెంట్ అఫ్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా, యెన్ ఐ టి టి టి ఆర్ చెన్నై పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్‌లలో నిరంతర నాణ్యత మెరుగుదలకు యెన్ బి ఏ అక్రిడిటేషన్ కీలకం మన్నారు. ఈ ఐదు రోజుల పాటు అధ్యాపకులకు శిక్షణను అందిస్తామని సకాలంలో వీటి ని ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పార్క్‌సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రదీప్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : గ్రామపంచాయతీని పరిశుభ్రంగా ఉంచడానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అధ్వర్యంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, పంచాయితీ సెక్రటరీ వివి ప్రసాద్ కృషి చేస్తున్నారు.రోడ్ల పైన దుమ్ము ధూళి లేకుండా శుభ్రం చేసేందుకు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి అధునాతన యంత్రాన్ని కొనుగోలు చేశారు.రోడ్ల పైన దుమ్ము ధూళి లేకుండా శుభ్రం చేస్తున్నారు.గత ప్రభుత్వంలో మేజర్ గ్రామపంచాయతీలో కుంటు పడిన అబివృద్ధి పనులన్నీ ఎమ్మెల్యే హయాంలోనే పునరుద్ధరణకు నోచుకున్నాయి. కృష్ణానగర్‌లో సంవత్సరాలు తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రధాన రోడ్డు సమస్యను పరిష్కరించారు.స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జగడంపల్లి,వినాయక నగర్‌లో రోడ్లపనులు చేపట్టారు.అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారు.వేసవిలో తాగునీరు కొరత రాకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారితోపాటు మొత్తం అన్ని వార్డులలో వీధి లైట్లు ఏర్పాటు చేశారు. పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారు.డివైడర్ మధ్యలో కాలుష్య నివారణ మొక్కలు నాటారు.ప్రధాన రోడ్లు అబివృద్ధితోపాటు అన్ని రకాల మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నారు. పరిశుభ్రంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారు. గ్రామపంచాయతీలోని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన రైతులను ఆఫీసుల చుట్టూ తీసుకోకుండా సమస్యలు పరిష్కరించి పంపాలని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన రైతుల సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ అరవింద్ కిషోర్‌ను కోరారు. రైతులు ముఖ్యంగా అడంగల్‌లో వన్‌బి భూమి కొలతలు తదితర అంశాలపై వస్తారని వారిని ఎక్కువ రోజులు ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా వారి పనులు జరిపాలని ఆయన కోరారు ప్రజలను ఆఫీసుల చుట్టూ తివ్వకూడదని ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తాసిల్దార్ అరవింద్ కిషోర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కె విశ్వనాథ్ రెడ్డి సర్పంచులు భూషణ్ రెడ్డి వెంకట్ రెడ్డి రామాంజులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సుబ్బారెడ్డి మాజీ ఎంపిటిసి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి

రిమ్స్ డెంటల్ హాస్పిటల్ టీమ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పిల్లలు చిన్నతనం నుండి దంతాలను ఆరోగ్యం గా ఉంచుకోవాలని రిమ్స్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ జాన్, డాక్టర్ జోస్న, డాక్టర్ జాన్ విక్లిఫ్ డాక్టర్ రషీద లు అన్నారు.సోమవారం కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న గురుకుల్ విద్యాపీఠ్ స్కూల్ నందు ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పరీక్షించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిరోజు రెండుసార్లు బ్రష్ చేయాలని దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవిఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఏ .వెంకటేశ్వర్లు ఏవిఆర్ విద్యా సంస్థల సీఈఓ ఏఎల్ వివేకానంద ,పాఠశాల డైరెక్టర్ ఏ. వీర కుమారి, పల్లవి, ప్రిన్సిపాల్ ముని చంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ, ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత గిరిజనులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న పార్టీలు

దళిత గిరిజన ప్రజాసంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-బద్వేలు : 2009 నుంచి నేటి వరకు బద్వేల్ ప్రాంతాన్ని ఎస్సీ రిజర్వేషన్ ఉన్నప్పటికీ ఎస్సీ ఎస్టీ కాలనీలు అభివృద్ధి మార్గంలో ప్రయాణించకపోగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే సామెత గా ఉందని దళిత గిరిజనులను ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్ప వాళ్ల అభివృద్ధికి పాటుపడకపోవడం దురదృష్టకరమని పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటీ పిచ్చయ్య పేర్కొన్నాడు. సోమవారం నాడు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2009 నుండి నేటి వరకు బద్వేల్ ప్రాంతాన్ని ఎస్సీ రిజర్వుడ్ గా ఉన్నప్పటికీ ఎస్సీ ఎమ్మెల్యేలను రబ్బర్ స్టాంపుగా వాడుకుంటున్నారు కానీ వారి వల్ల బద్వేల్ ప్రాంత అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని వారు విమర్శించారు. ఇప్పటికైనా దళిత ఎమ్మెల్యేలను స్వతంత్రంగా దళితవాడల అభివృద్ధి కోసం కృషి చేసేందుకు చొరవ చూపాలని అన్నారు. దళిత ఎమ్మెల్యేలకు స్వయం ప్రతిపత్తి ఇచ్చి వారి ద్వారా బద్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో ప్రయాణించుటకు అధికార ప్రతి పక్ష నాయకులు చొరవ చూపాలని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న రాజ్యం రావాలంటే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితుల అభివృద్ధికి ఆకాంక్షించే నాయకులను ఎన్నుకోవాలని ప్రజలను ఆయన కోరాడు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పడిగే వెంకటరమణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు జరగబోయే ఎన్నికలలో ప్రజలకు పేదలకు స్వతంత్రంగా పాటుపడే ఎమ్మెల్యే అభ్యర్థులను ఎన్నుకోవాలని వారి ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నాడు. దళిత గిరిజన ఓట్లను ఓటు బ్యాంకుగా చూడకుండా మనుషులుగా గుర్తించి వాళ్ళ అభివృద్ధి కోసం పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని ఆయన పేర్కొన్నాడు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటుతున్న దళిత గిరిజనులు లాభం పొందిన దాఖలాలు లేవని ఇప్పటికైనా ప్రధాన పార్టీలు దళిత గిరిజనులకు ఎక్కువ స్థానాలు ఇచ్చి బహుజన రాజ్యాధికారం కోసం ప్రధాన పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొన్నేపల్లి చిన్న మునెయ్య దళిత హక్కుల పోరాట సమితి పడిగా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కె.విజయమ్మ ఆశీస్సులతో యువ నాయకులు రితేష్ రెడ్డి సారధ్యంలో రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ విజయ బావుటా ఎగురవేసి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి బహుమానంగా అందివ్వడమే లక్ష్యంగా బద్వేల్ ఇన్‌ఛార్జ్ బొజ్జ రోషన్న చేపట్టిన "బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల టౌన్ రంగసముద్రం పంచాయతీ బూతు నెంబర్ 78, 78వ వార్డులో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలు గురుంచి వివరించి తెలుగుదేశం, జనసేన సుస్థిర కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి మండల అధ్యక్షుడిగా ఎస్.నాగరాజ

విశాలాంధ్ర - సుండుపల్లి : రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ చుండుపల్లె మండల బిజెపి అధ్యక్షులుగా నాగరాజను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ నా పై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు ధన్యవాదాలు తెలిపారు. రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్‌కు ఇతర చుండుపల్లి మండల నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

జై భీమ్ మాల మహాసేన సభ్యత్వం కార్డులు విడుదల

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో మాల ల ఐక్యత మరియు అభివృద్ధి కొరకు సభ్యత్వం నమోదు కార్యక్రమం సోమవారం జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో మాలాలందరిని ఒకే తాటిపైకి తెచ్చి అభివృద్ధి పొందెందుకు మరియు మాల లకు ఏ సమస్య వచ్చిన అండగా మాల మహాసేన ఉంటుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ మాల మహాసేన ప్రధాన కార్యదర్శి చైతల్య, శ్యాంసున్, శబాష్టిన్, రాజారత్నం, లక్షుమయ్య, చిన్న, ఓబులేసు, విజయ్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్సై

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఐ టౌన్ చర్చి క్రీడా మైదానంలో సోమవారం ఉదయం స్థానిక ఎస్సై ఋషికేశవరెడ్డి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గెలుపు ఓటములు తీసుకోవాలని యువకులు క్రీడా స్ఫూర్తితో క్రికెట్ ఆడాలన్నారు ఈ కార్యక్రమంలో నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ కుమార్ రెడ్డి కార్యవర్గ సభ్యుడు సురేష్ సుబ్బరాయుడు మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సమావేశానికి

డుమ్మా కొట్టిన మండల నాయకులు

విశాలాంధ్ర-అట్లూరు : త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైఎస్ఆర్సిపి పార్టీ మేము సిద్ధం మా బూతు సిద్ధం సమావేశం బూత్ కన్వీనర్లు కార్యకర్తలతో బద్వేల్ కడప ప్రధాన రహదారి అట్లూరు మండలంలోని కుంభగిరి మల్లికార్జున్‌రెడ్డి ఎస్టేట్లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డిసీ గోవింద రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎంపీపీ వర్గం, ముత్తుకూరు ఎంపీటీసీ, మన్యంవారిపల్లి సర్పంచ్, కో ఆప్షన్ సభ్యులు, మాడపూర్ సచివాలయ కన్వీనర్ కొల్లు వెంకటసుబ్బారెడ్డి సచివాలయ కన్వీనర్లు కొంతమంది ఈ కార్యక్రమానికి డుమ్మా కొట్టినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ సమావేశానికి ఎంపీపీ వర్గం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య అట్లూరు మండలాన్ని ప్రభావం చేయగల వ్యక్తి డుమ్మా కొట్టడంతో ఆయన వర్గీయులు మొత్తం కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో అట్లూరు మరియు బద్వేల్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఈ మీటింగుకు కొందరు వైఎస్ఆర్సిపి నాయకులు రాకపోవడంతో వీరు టిడిపిలో చేరతారని నియోజకవర్గ స్థాయిలో చర్చించుకున్నట్లు రాజకీయాలు గుప్పుమన్నాయి. దీంతో అసమ్మతి వర్గానికి డిసీ గోవింద్‌రెడ్డి చరవాణిలో ఎన్నోసార్లు ఫోన్ చేసినప్పటికీ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి వర్గం అయోమయంలో పడింది. ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సద్విని యోగం చేసుకోవాలని పైరవీలు చేసినట్లు సమాచారం. మన్యంవారిపల్లి గ్రామం నుండి మండల సచివాలయాల కన్వీనర్ మల్లికార్జున్‌రెడ్డి ఒకే ఒక్కరు హాజరవడం ఒకింత ఆశ్చర్యానికి గురి అయింది. పార్టీ ఎమ్మెల్సీ వర్గం నాయకులు ఈ సమావేశానికి కొంతమంది వైసీపీ నాయకులను కార్యకర్తలను వేకువజాము నుంచె కొందరు నాయకులు ఇండ్ల దగ్గరికి వెళ్లి వాహనాల్లో సమావేశానికి తరలించినట్లు సమాచారం. ఇలాగే ఉంటే వైసీపీకి భారీ స్థాయిలో నాయకులు నేడు రేపు అన్న విధంగా బాయ్ బాయ్ చెప్పే అవకాశం ఉందని మండల వ్యాప్తంగా గుప్పుమన్నాయి.

సుండుపల్లెలో అన్నదానం

విశాలాంధ్ర - సుండుపల్లి : బస్టాండ్ ఆవరణంలో రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుసహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి కిసాన్ మచ్చ జోనల్ ఇన్చార్జి వెంకటరామరాజు ఓబిసి మండల అధ్యక్షులు గొడ్డిండ్ల శ్రీనివాసులు బిజెపి మండల యువమోర్చా నాయకులు సిద్దేశ్వర మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గూడ్స్ హమాలీల సమస్యలు డిఆర్ఎంకు దృష్టికి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప రైల్వే స్టేషన్‌లో గూడ్స్ షెడ్ హమాలీలు తమ సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోక ఇబ్బందులు పడుచున్నారని తక్షణమే పరిష్కరించాలని సోమవారం కడప రైల్వే స్టేషన్ పరిశీలనకు వచ్చిన డిఆర్ఎమ్ విన్నీత్ సింగ్‌ను రైల్వే గూడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్ష కార్యదర్శులు కెసి.బాదుల్లా, ఎస్ మహబూబ్ బాషాలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను వివరించారు. యూనియన్ కార్యాలయం పక్కనే రైల్వే లైనుకు ఉపయోగించిన సిమెంటు (దిమ్మెలు)పొల్లు పక్కనే ఉంచడం మూలంగా వాటి క్రిందికి మురికి నీరు నిల్వ ఉండి పాములు, తేళ్లు తిరుగుచున్నాయని వాటిని తొలగించి స్కూటర్ పార్కింగ్ కొరకు షెడ్డు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలి యూనియన్ నాయకులు పాల్, శ్రీను, చిన్న ఓబులేసు, గంగయ్య, సుబ్బరామ్, సూరి ,మళ్లీ, రంగనాయకులు పాల్గొన్నారు.

రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్

డా.నాగుల అంకన్నకు ప్రశంసలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయం కులసచివులుగా ఎంపికైన ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డాక్టర్ నాగుల అంకన్నను యోగివేమన విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య అభినందించారు. విశ్వవిద్యాలయ విధుల నుంచి రిలీవ్ చేస్తూ పత్రాన్ని అందజేశారు. రాయలసీమ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులకు అంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

ఉపన్యాస పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కోసం ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు కడప నెహ్రూయువకేంద్ర జిల్లా అధికారి మణికంఠ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్మెంటు భవనంలో జరిగే జాతయ యూత్ పార్లమెంటు ఫెస్టివల్ 2024 అను కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 18నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు గల యువత ఈ పోటీలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ ఉపన్యాస పోటీలలో విజేతలకు జిల్లా స్థాయి ఆ తర్వాత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించే పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ నెల 17వ తేద శనివారం ఆన్‌లైన్ ద్వారా వర్చువల్ మోడ్‌లో జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా యువ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9177616677 అను సెల్ నంబరును సంప్రదించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

వైభవంగా ఆదిశంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని కొత్తకోడూరు వద్ద సోమవారం ఉదయం బ్రాహ్మణ సేవా సంఘం(రైల్వేకోడూరు, చిట్వేల్, ఓబులవారిపల్లి) అధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య మూలవిరాట్టు ప్రతిష్ట మహోత్స కార్యక్రమాలను వైభవంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమాలు 12,13,14, తారీఖులలో మూడు రోజుల పాటు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతాయన్నారు. ఆఖరి రోజు 14 తారీఖున బుధవారం విగ్రహ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హోమాలు జరుగుతాయన్నారు. రైల్వేకోడూరు చరిత్రలో లేని శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య మూలవిరాట్టు ప్రతిష్ట బ్రాహ్మణ సేవా సంఘం అధ్వర్యంలో జరగడం సంతోషమని స్థానికులు పేర్కొన్నారు. 14 తారీఖున బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆదిశంకరాచార్యుల ప్రతిష్ట మఠం నిర్మాణమునకు సహకరించిన దాతలకు,జీవిత చందా దారులకు సంఘం మాజీ అధ్యక్షులకు ఘనంగా సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బ్రాహ్మణ సేవా సంఘం వారు పేర్కొన్నారు. మూడు మండలాలలో ముఖ్యమైన భక్తులందరికీ ఆహ్వాన పత్రికలు అందజేశారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ లో టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం రాజంపేట పట్టణం బత్యాల భవన్ లోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆధ్వర్యంలో రాజంపేట నియోజకవర్గం అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలకు, బూత్ కన్వీనర్లకు "ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం" నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీలో నాయకులు, కార్యకర్తలు అందరూ తమ వంతు కృషి చేయాలని., జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అందరూ కలిసి తొందరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణ, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు ప్రతి ఒక్కరూ టెలిగ్రామ్ యాప్ లోని మై టిడిపి బోట్ లో లాగిన్ కావాలని తెలిపారు., అలాగే పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలు భవిష్యత్ కు గ్యారెంటీ, టెలిగ్రామ్ బాట్ ల పైన ఓటర్ వెరిఫికేషన్ పైన, కుటుంబ సాధికారిక సారథులు, మన టీడీపీ ఇంకా తదితర అంశాలను వారి మొబైల్ ఫోన్లో టెలిగ్రామ్ యాప్ లాగిన్ లోకి వెళ్లి . వారికి కేటాయించిన ప్రాంతాల్లో వారు స్వయంగా ఇంటింటికి వెళ్లి వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. మన టిడిపి యాప్ కూడా ప్రతి ఒక్కరు మీ మొబైల్ ఫోన్లో ఇన్స్టాల్ చేసుకుని అందులో వస్తున్న పోస్టులను షేర్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీడిపి అసెంబ్లీ అధ్యక్షుడు(ట్రైనర్) మోదుగుల హరిప్రసాద్ పాల్గొని సబంధిత కార్యక్రమాలపై పైన తెలిపిన పదవుల్లో ప్రతి టీడీపీ నేతలకు అవగాహన కల్పిస్తూ , వివరిస్తూ,శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్,యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: జిల్లాలో బజార్లో,షాపుల్లో, అంగళ్ళలో లోడింగ్ అన్ లోడింగ్ పనులు చేస్తున్న హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ఏఐటియుసి పోరాటం చేస్తుందని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని ప్రభుత్వాల నుండి హమాలి కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు రఘునాథ్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగులప్ప, నారాయణ స్వామి,గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా నిఘా

పర్యవేక్షణ కమిటీ సమావేశం

విశాలాంధ్ర- రాయ చోటి: 2024 మొదటి త్రైమాసికానికి సంబంధించి ఈనెల 13న జిల్లాస్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న మంగళవారం ఉదయం 11 గంటలకు రాయచోటి కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి అధికారులందరూ పూర్తి సమాచారంతో హాజరు కావాలని అలాగే కమిటీ సభ్యులందరూ కూడా తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్ :ఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ద్విచక్ర వాహణాల దొంగతనం చేసే బత్తల అంకయ్య అనే వాహణాల దొంగను అరెస్ట్ చేసి 21ద్విచక్ర వాహణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో గత 6నెలలుగా ద్విచక్ర వాహణాలు దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. చాపాడు మండలం వరదాయపల్లెకు చెందిన గోర్ల ఈశ్వరయ్య జనవరి 26వ తేదిన పాతబస్టాండ్ వద్ద తన ద్విచక్ర వాహణాన్ని పార్క్ చేయగా ఎవరో దొంగలించుకుపోయినట్లు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ద్విచక్ర వాహణాల దొంగను పట్టుకోవడానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామన్నారు. ద్విచక్ర వాహణాల దొంగ బత్తల అంకయ్యను సోమవారం మధ్యాహ్నం పొట్టి పాడు రోడ్డులోని సింగం ఫంక్షన్ హాలు వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న టీవీఎస్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని, అతనిని విచారించగా దొంగలించిన ద్విచక్ర వాహణాలు ఊరికి దూరంగా ఒక పాడుబడిన ఇంటిలో ఉంచినట్లు తెలిపారన్నారు. సిబ్బంది అక్కడికి వెల్లి దాచి ఉంచిన 20ద్విచక్ర వాహణాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ద్విచక్ర వాహణాల దొంగను రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ మురళీధర్, సీఐ వెంకటరమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి

అధిక ప్రాధాన్యత

ఎంపీడీఓగా రంతుల్లయ్య

విశాలాంధ్ర -యర్రగుంట్ల : యర్రగుంట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రంతుల్లయ్యను నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. రంతుల్లయ్య ఇప్పటి వరకు ఈఓపీఆర్‌డీగా విధులు నిర్వహించారు. తాజాగా ఆయనకు ఎంపీడీవోగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రంతుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు పూర్తి స్థాయిలో శ్రమిస్తానని స్పష్టతనిచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు.